ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 06.09.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. యువత ప్రపంచానికి నాయకత్వం వహించగల గ్లోబల్ కన్సల్టింగ్, అకౌంటింగ్, ఫైనాన్షియల్, లీగల్ సంస్థలను నిర్మించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు.

2. ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు నుండి నాలుగు రోజుల పాటు అస్సాం, మేఘాలయ, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్‌లలో పర్యటిస్తారు.

3. రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి ప్రయత్నాలను పునరుద్ధరించేందుకు అమెరికా ప్రత్యేక రాయబారులతో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కీలక చర్చలు జరిపారు.

4. దుబాయ్‌లో జరిగిన మహిళల ఆసియా కప్ టి20 మ్యాచ్‌లో భారత మహిళల జట్టు పాకిస్థాన్‌పై ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

**PM – SRCC**

యువత మునుపటి తరాల కంటే పెద్ద కలలు కనాలని, ప్రపంచానికి నాయకత్వం వహించగల గ్లోబల్ కన్సల్టింగ్, అకౌంటింగ్, ఫైనాన్షియల్, లీగల్ సంస్థలను నిర్మించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. ఢిల్లీ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రతిష్టాత్మక శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ శతాబ్ది వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అగ్రగామి కంపెనీలకు భారతీయులు నాయకత్వం వహిస్తున్నప్పుడు, భారతీయులు స్థాపించిన కంపెనీలు

ప్రపంచాన్ని ఎందుకు నడిపించకూడదని ప్రశ్నించారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారతదేశం 7.8 శాతం త్రైమాసిక వృద్ధిని నమోదు చేయడం దేశ ఆర్థిక పటిష్టతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించామని, జమ్మూ కాశ్మీర్ నుండి ఈశాన్య రాష్ట్రాల వరకు శాంతి పునరుద్ధరించబడిందని మోదీ అన్నారు.

బైట్ … నరేంద్రమోదీ

ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ… భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ ఈకోసిస్టమ్‌గా ఎదిగిందని అన్నారు.

NSD

**VP VISIT**

ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు నుండి నాలుగు రోజుల పాటు అస్సాం, మేఘాలయ, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్‌లలో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా, ఉప రాష్ట్రపతి చారిత్రక, సామాజిక జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థలను సందర్శించడంతో పాటు, పలు విద్యా, సాంస్కృతిక ప్రజా కార్యక్రమాలలో పాల్గొంటారు. ఈరోజు ఉప రాష్ట్రపతి అస్సాంలోని గౌహతిలోని గీతానగర్ కళాశాల స్వర్ణోత్సవ వేడుకలకు హాజరవుతారు. అనంతరం, శ్రీమంత శంకరదేవ హెల్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం - స్నాతకోత్సవానికి హాజరవుతారు. షిల్లాంగ్ లోని సోసో థామ్ ఆడిటోరియంలో జరిగే సాంస్కృతిక కార్యక్రమానికి హాజరవుతారు. ఎల్లుండి, ఉప రాష్ట్రపతి ఇంఫాల్‌ను సందర్శిస్తారు. మోయిరాంగ్‌లోని INA మ్యూజియం, యుద్ధ స్మారక చిహ్నాన్ని, అలాగే ఇంఫాల్‌లోని సైనిక్ పాఠశాలను సందర్శిస్తారు.

NSD

**PREZ GOV A&NI**

ఉత్తరప్రదేశ్ మాజీ ఉపముఖ్యమంత్రి, ప్రస్తుత రాజ్యసభ ఎంపీ డాక్టర్ దినేష్ శర్మను అండమాన్, నికోబార్ దీవుల నూతన లెఫ్టినెంట్ గవర్నర్‌గా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియమించారు. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. బాధ్యతలు స్వీకరించిన రోజు నుండి ఈ నియామకం అమలులోకి వస్తుంది. అండమాన్ నికోబార్ దీవులకు అక్టోబర్ 2017 నుండి

లెఫ్టినెంట్ గవర్నర్‌గా సేవలందిస్తున్న అడ్మిరల్ (రిటైర్డ్) దేవేంద్ర కుమార్ జోషి స్థానంలో డాక్టర్ దినేష్ శర్మ బాధ్యతలు చేపట్టనున్నారు.

NSD

**AMIT SHAH - GOA**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా మూడు రోజుల పర్యటన నిమిత్తం గోవా చేరుకున్నారు. పర్యటనలో భాగంగా ఆయన 28వ 'పశ్చిమ ప్రాంతీయ మండలి' సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. పర్యటనలో భాగంగా ఈరోజు గోవా రాష్ట్రానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. ఆ తర్వాత బిజెపి నూతన రాష్ట్ర కార్యాలయం 'అటల్ భవన్'ను ప్రారంభించి, పార్టీ రాష్ట్ర కోర్ కమిటీతో సమావేశమవుతారు. రేపు, వెస్ట్రన్ జోనల్ కౌన్సిల్ సమావేశానికి అధ్యక్షత వహించడంతో పాటు గోవా పోలీసులకు ప్రతిష్టాత్మక 'ప్రెసిడెంట్స్ పోలీస్ కలర్' పురస్కారాన్ని బహుకరిస్తారు.

NSD

**KIRTI - SAUDI ARABIA VISIT**

కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ నాలుగు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం సౌదీ అరేబియాలోని రియాద్ చేరుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన సౌదీ మంత్రులతో ఉన్నత స్థాయి చర్చలు జరుపుతారు. అలాగే సౌదీలో ఉన్న భారతీయ వ్యాపారవేత్తలు, నిపుణులు, కార్మికులతో ముఖాముఖి సమావేశమవుతారు. విదేశాల్లోని భారతీయ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందనడానికి ఈ సమావేశాలు నిదర్శనమని విదేశాంగ శాఖ పేర్కొంది. మానవ వనరులు, నైపుణ్యాభివృద్ధి, పర్యావరణం, వాతావరణ మార్పులు, అంతర్జాతీయ వ్యవహారాల్లో ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఈ పర్యటన మరింత బలోపేతం చేయనుంది.

NSD

**US - RUSSIA-UKRAINE**

రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి ప్రయత్నాలను పునరుద్ధరించేందుకు అమెరికా ప్రత్యేక రాయబారులు స్టీవ్ విట్‌కాఫ్, జారెడ్ కుష్నర్‌లు మాస్కోలోని క్రెమ్లిన్‌లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో కీలక చర్చలు జరిపారు. యుఎస్ ప్రతినిధుల పర్యటన సందర్భంగా రష్యా అధ్యక్షుడు పుతిన్ – కీవ్ పై మూడు రోజుల పాటు దాడులను నిలిపివేయాలని ఉత్తర్వులు జారీ చేయగా, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ కూడా రేపటి వరకు మాస్కోపై దాడులు చేయబోమని ప్రకటించారు. రష్యాతో చర్చలు ముగించుకున్న యుఎస్ ప్రతినిధి బృందం శాంతి ప్రక్రియలో భాగంగా మొదటిసారిగా ఉక్రెయిన్ లో పర్యటించనుంది.

NSD

**CHHATTISGARH-NIA**

ఛత్తీస్‌గఢ్‌లోని జగ్దల్‌పూర్‌లో ఉన్న ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు, 2013 నాటి 'జీరమ్ లోయ' మావోయిస్టు దాడి కేసులో నిందితులైన పదిమందినీ దోషులుగా నిర్ధారించింది. ఈ కేసులో విచారణ ఎదుర్కొన్న మొత్తం 11 మంది నిందితులలో ఒకరు విచారణ సమయంలో మరణించారు. కోర్టు ఇద్దరు మహిళలతో సహా పది మంది నిందితులను 29 మంది హత్యకు, 15 మందిపై హత్యాయత్నానికి పాల్పడినట్లు దోషులుగా ప్రకటించింది. వీరికి విధించే శిక్షాకాలాన్ని ఈనెల 16న వెల్లడించనున్నట్లు కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. మే 2013లో కాంగ్రెస్ నాయకుల కాన్వాయ్‌పై మావోయిస్టులు జీరమ్ లోయలో దాడి చేశారు. ఈ దారుణ ఘటనలో సీనియర్ కాంగ్రెస్ నాయకులతో సహా 29 మంది ప్రాణాలు కోల్పోయారు.

NSD

**WOMEN'S CRICKET**

దుబాయ్‌లో జరిగిన మహిళల ఆసియా కప్ టి20 మ్యాచ్‌లో భారత మహిళల జట్టు పాకిస్థాన్‌పై ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 18.1 ఓవర్లలో కేవలం 55 పరుగులకే ఆలౌటైంది. భారత యంగ్ స్పిన్నర్లు శ్రీ చరణి, ప్రేమా రావత్ చెరో మూడు వికెట్లు తీశారు. అనంతరం 56 పరుగుల లక్ష్యాన్ని భారత్ 8.4 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. కెప్టెన్ హర్మాన్‌ప్రీత్ కౌర్ 18 పరుగులతో నాటౌట్‌గా నిలిచింది. ఈ మ్యాచ్

హర్మాన్‌ప్రీత్‌కు భారత కెప్టెన్‌గా 150వ టి20 ఇంటర్నేషనల్ కాగా, అంతర్జాతీయ క్రికెట్‌లో ఈ ఘనత సాధించిన తొలి కెప్టెన్‌గా ఆమె చరిత్ర సృష్టించింది. టి20 ఆసియా కప్‌లో పాకిస్థాన్‌తో జరిగిన ఎనిమిది మ్యాచ్‌ల్లో భారత్‌కు ఇది ఏడో విజయం.

NSD

**IMD**

ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్, సిక్కిం, బీహార్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, ఛండీగఢ్, హర్యానా, తూర్పు రాజస్థాన్, ఢిల్లీ, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో రేపటి వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈరోజు జమ్మూ కాశ్మీర్, లడఖ్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, అండమాన్ నికోబార్ దీవులలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాల్లోనూ ఈరోజు ఇదే తరహా వాతావరణం కొనసాగవచ్చని పేర్కొంది. రాబోయే 2 నుండి 3 రోజుల పాటు అరేబియా సముద్రంలోకి చేపల వేటకు వెళ్లవద్దని మత్స్యకారులను ఐఎమ్‌డీ కోరింది.

NSD

**PIYUSH GOYAL**

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఉత్తర ముంబైలోని కాండివలిలో రెండవ నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు. ఉత్తర ముంబై వ్యాప్తంగా ఇటువంటి మరిన్ని కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు, వివిధ సంస్థలు, పారిశ్రామిక సంఘాల భాగస్వామ్యంతో ఉద్యోగ మేళాలను నిర్వహిస్తామని ప్రకటించారు.

NSD

**SHUKLA MP-I 06.09.2026**
**PM - SRCC**

Prime Minister Narendra Modi has urged young Indians to dream even bigger than previous generations and build global consulting, accounting, financial and legal firms capable of leading the world. Mr Modi

said, Today, Indians are leading the top companies of the world, so why can’t companies built by Indians lead the world?. Prime Minister was addressing centenary celebrations of Shri Ram College of Commerce (SRCC) at Delhi University yesterday evening.  Mr Modi said, India's 7.8 percent quarterly growth amid global uncertainty reflects its economic strength. He said, India has come a long way, from policy paralysis to policy dynamism. He said the world is watching India become the fastest growing major economy. Contrasting past struggles with today's achievements, Prime Minister emphasized that terrorism has been defeated, with armed forces confidently striking enemies in their own homes and peace restored from Jammu and Kashmir to the Northeast.

**(S/B PM MODI)**

Presenting hard economic data to counter persistent critics, Prime Minister detailed that between April and June, electricity production increased by 9 percent. Mr Modi said overall vehicle sales surged by over 20 percent during the period, driven by a 20 percent growth in two-wheelers and nearly 30 percent in three-wheelers. He stressed that an 8 percent increase in steel and cement consumption proves that construction, housing, and commercial activity are rapidly expanding. Mr Modi shared that smartphone exports now exceed 2.5 lakh crore rupees, while domestic defense production has hit an all-time high of nearly 2 lakh crore rupees.

**(S/B PM MODI)**

Prime Minister said SRCC has given generations of students the opportunity to learn, grow and make a difference over the years. Mr Modi said the college has distinguished itself over the years, making a mark for academic excellence. He termed the alumni of SRCC as very special and 'the OGs'. The Prime Minister stated that former Finance Minister Arun Jaitley was an alumnus of SRCC. He said SRCC alumni have left their mark in every sector, from arts to politics. He added that together, 140 crore Indians will make India both Viksit and Aatmanirbhar.

**(S/B PM MODI)**

Prime Minister Modi highlighted the profound significance of this 100-year milestone for both the college and the nation's education sector, and paid tribute to founder Shri Ram and bowed to his enduring vision. Education Minister Pralhad Joshi, in his speech, praised SRCC for maintaing its high standard over the years. He said today India is the third largest Start Up ecosystem under the leadership of Prime Minister Modi. He said

there is requirement of skilled human resources in the global market. The Minister termed it an opportunity for the young population.

**(S/B PM MODI)**

Prime Minister Modi traveled by the Delhi Metro as he headed to SRCC to participate in the college's centenary celebrations yesterday evening.

**BISHAL EP-I 05.09.2026**

**VP- NE VISIT**

Vice-President C P Radhakrishnan will undertake a four-day visit to Assam, Meghalaya, Manipur and Arunachal Pradesh starting tomorrow. During his visit, the Vice-President will participate in a series of academic, cultural and public engagements, besides visiting institutions of historical, social and national significance.

On the first day, the Vice-President will attend the Golden Jubilee celebrations of Geetanagar College, formerly known as Kanya Mahavidyalaya in Guwahati, Assam. He will later attend the Convocation Ceremony of Srimanta Sankaradeva University of Health Sciences (SSUHS), Guwahati. On Monday, Mr Radhakrishnan will attend a foundation stone laying programme at Gauhati University, followed by an interaction with students, faculty members and leading citizens at the University's Convention Centre. He will thereafter proceed to Shillong, where he will attend a public reception and cultural programme at Soso Tham Auditorium.

On September 8, the Vice-President will visit Imphal. He will visit the INA Museum and War Memorial at Moirang and Sainik School Imphal. He will thereafter proceed to Itanagar. On the final day of his visit, Mr Radhakrishnan will attend a special session of the Arunachal Pradesh Legislative Assembly and visit the Assembly Gallery-cum-Museum. He will also visit Nyedar Namlo, Jawaharlal Nehru State Museum in Itanagar and the Donyi Polo Mission School for the hearing and visually impaired.

**<><><> VISHNU/1606 HRS**

**BISHAL::RZ EP-I 05.09.2026**

**PIYUSH GOYAL**

Union Commerce and Industry Minister Piyush Goyal today inaugurated the second skill development centre at Kandivali in North Mumbai. He announced plans to establish more such centres across North

Mumbai and organise job fairs in collaboration with companies and industrial associations. Mr. Goyal also said a project would be undertaken to comprehensively beautify Sanjay Gandhi National Park. Expressing confidence in the rapid progress of the Coastal Road project, he said it would transform the face of North Mumbai.

**<><><><>**

**PRARTHNA, MADHURI PANGE/ MUMBAI/ MAIL/ 2025**

**SHUKLA :: AARTI MP-I 06.09.2026**

**AMIT SHAH - GOA**

Union Home Minister Amit Shah arrived in Goa last night on a three-day visit during which he will chair the 28th meeting of the Western Zonal Council. Today, he is scheduled to chair a Home Ministry meeting, address a press conference and inaugurate the BJP’s new state office. More details in this report:

**V/C- NIKHIL**

***Amit Shah will begin his engagements today with a meeting to review important matters related to Goa. He will then address a press conference, before inaugurating BJP’s newly constructed state office, Atal Bhavan. Mr Shah will also meet the party's State Core Committee during the day. Tomorrow, his engagements include the Western Zonal Council meeting and the presentation of the President’s Police Colour to Goa Police.Nikhil Upadhyay, Akashvani News, Panaji.***

**Nikhil Upadhyay, Panaji, mail/0512**

**SHUKLA MP-I 06.09.2026**

**KIRTI - SAUDI ARABIA VISIT**

Minister of State for External Affairs Kirti Vardhan Singh reached Riyadh, Saudi Arabia yesterday on a four-day visit. In a social media post, Mr Singh informed that he was received by Indian Ambassador Vipul and Saudi Arabia's Deputy Minister for International Affairs, Ministry of Human Resources and Social Development, Dr Tariq Al Hamad. He said that he is looking forward to hold fruitful engagements with Saudi counterparts and meaningful interactions with Indian diaspora and business leaders in the

Kingdom during his visit. The Ministry of External Affairs said that this marks Mr Singh's first official visit to Saudi Arabia. During the visit, he will meet with the Saudi Minister of Human Resources and Social Development, Minister of State for Foreign Affairs and Climate Affairs Envoy, Vice Minister for Environment, Water and Agriculture, as well as other dignitaries. The Minister will also meet with a large cross-section of the Indian community in Saudi Arabia and Indian business leaders, entrepreneurs and professionals during the visit. He will interact with Indian workers reflecting the Government’s unwavering commitment to the welfare of Indian workers overseas. The Ministry highlighted that the visit will provide an opportunity for both sides to discuss issues of mutual interest in the areas of human resources, skill development, environment, climate change and international affairs and further strengthen the multifaceted strategic partnership between India and Saudi Arabia.

**CB/ARZOO/SUPARNA/0453**

**SHUKLA MP-II 06.09.2026**

**US - RUSSIA-UKRAINE**

Russian President Vladimir Putin met with US envoys Steve Witkoff and Jared Kushner at the Kremlin yesterday. Russian President Vladimir Putin held more than three hours of talks with US envoys in an effort to revive stalled efforts to end the Russia-Ukraine conflict. The meeting came amid continued aerial attacks between Russia and Ukraine. During the talks, President Putin ordered a three-day pause in Russian strikes on Kyiv, while Ukrainian President Volodymyr Zelenskyy said Ukraine is ready to halt strikes on Moscow until Monday. The US envoys are also scheduled to visit Kyiv today, marking their first trip to the Ukrainian capital as part of the peace process. At the Kremlin, President Putin asked the envoys to convey his warm wishes and gratitude to US President Donald Trump, while describing the situation in Ukraine as complex. The latest diplomatic efforts come as Washington seeks to regain momentum in negotiations aimed at ending the conflict.

**SANSKAR/PTI/0527**

**SJA :: BHUVNESH NP-I 05.09.2026**

**PREZ GOV A&NI**

President Droupadi Murmu today appointed Dr Dinesh Sharma as the Lieutenant Governor of the Andaman and Nicobar Islands. A press communique issued by the Rashtrapati Bhavan informed about it. Dr Sharma will succeed Admiral Devendra Kumar Joshi (Retd) who was serving as Lt Governor of the Islands since October 2017. Dr Sharma is presently a Rajya Sabha MP from Uttar Pradesh has also served as Deputy Chief Minister of the state.

**ANUPAM MISHRA/2353 HRS**

**SHUKLA MP-II 06.09.2026**

**WOMEN'S CRICKET**

In Women's Cricket, India defeated Pakistan by seven wickets in a one-sided Women's Asia Cup T20 match in Dubai. Pakistan were bowled out for just 55 in 18.1 overs, their lowest-ever total in T20 Internationals. Young spinners Shree Charani and Prema Rawat took three wickets each, while Deepti Sharma claimed two. India chased down the target in 8.4 overs, with captain Harmanpreet Kaur remaining unbeaten on 18. The match also marked Harmanpreet's 150th T20 International as India's captain, making her the first international captain, male or female, to reach the milestone.

Pakistan started confidently at 27 without loss but lost six wickets for just nine runs as India's spinners took complete control. Charani returned figures of three for seven, while Rawat took three for nine. India's bowlers bowled 78 dot balls in Pakistan's innings and never allowed the opposition to recover. India have now won seven of the eight T20 Asia Cup meetings against Pakistan.

**SANSKAR/PTI/0504**

**BISHAL EP-I 5.9.26**

**EVE- IMD**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall over North Eastern states, Sub-Himalayan West Bengal, Sikkim, Bihar, Uttar Pradesh, Uttarakhand, Punjab, Chandigarh, Haryana, East Rajasthan, Delhi and Madhya Pradesh till Monday. The Met Department has also predicted thunderstorms accompanied with lightning and gusty winds over Jammu and Kashmir, Ladakh, Rajasthan, West Bengal, Interior Karnataka, Tamil Nadu, Puducherry, Karaikal and Andaman and Nicobar Islands for

next two days. Similar conditions are likely to prevail over North Eastern states, Chhattisgarh, Jharkhand and Uttarakhand till tomorrow. The weather agency has advised the fishermen to not to venture into Arabian Sea during the next three to four days. Meanwhile, different parts of the national capital today received moderate to heavy rainfall. The weather department has also predicted that the same weather condition will persist tomorrow as well. According to the IMD, the maximum temperature in the national capital is likely to hover between 31 and 33 degrees Celsius, while the minimum temperature will remain around 24-26 degrees Celsius.

**<><>ARZOO/SUPARNA/2003HRS**